APPSC గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జులై 28వ తేదీన నిర్వహించనున్నట్టు APPSC తెలిపింది కావున గ్రూప్ 2 అడిగే అవకాశం ఉన్న ఆంధ్రప్రదేశ్ ఎకానమీ విభాగానికి సంభందించిన ముఖ్య సమాచారం పరీక్షల ముందు తప్పనిసరిగా రివిజన్ చేసుకోవాలి. APPSC గ్రూప్ 2 ఆంధ్రప్రదేశ్ ఎకానమీ స్టడీ మెటీరియల్ మీకు అంశాల వారీగా ముఖ్య విషయాలను తెలియజేస్తుంది తద్వారా మీ రివిజన్ సమయం కూడా ఆదా అవుతుంది. ఈ కధనం లో ఆంధ్రప్రదేశ్ ఆర్ధిక వ్యవస్థ కి సంబంధించిన ముఖ్య సమాచారం తెలుసుకోండి.

# Andhra Pradesh Economy | ఆంధ్రప్రదేశ్ ఆర్ధిక వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.2,79,279 కోట్ల బడ్జెట్‌ను సమర్పించారు. మొత్తం బడ్జెట్‌లో ప్రత్యక్ష ప్రయోజన పథకాలకు రూ.54,228 కోట్లు కేటాయించారు, ఇందులో వైఎస్ఆర్ పెన్షన్ కానుక (రూ. 21,435 కోట్లు), వైఎస్ఆర్ రైతు భరోసా (రూ. 4,020 కోట్లు), జగనన్న విద్యా దేవెన (రూ. 2,842 కోట్లు) ఉన్నాయి, మరియు జగనన్న వసతి దేవెనా (దీనికి రూ. 2,200 కోట్లు లభిస్తాయి). ఇతర ప్రధాన DBT కేటాయింపులు వైఎస్ఆర్ ఆసరా (రూ. 6,700 కోట్లు), వైఎస్ఆర్ చేయూత (రూ. 5,000 కోట్లు) మరియు అమ్మ ఒడి (రూ. 6,500 కోట్లు) కేటాయించారు.

**Andhra Pradesh Economy:**

**ఆంధ్రప్రదేశ్ ఆర్ధిక వ్యవస్థ**

| | |
|---|---|
| | **గణాంకాలు** |
| **జి.డి.పి.** | ₹13,17,728 కోట్లు (2022–23) |
| **జి.డి.పి. పెరుగుదల** | 16.22%(2022–23 AE) |
| **తలసరి జి.డి.పి.** | ₹219,518 (US$2,749) (2022–23 AE) |

| | |
|---|---|
| **రంగాల వారీగా జి.డి.పి.** | • వ్యవసాయ వృద్ధి రేటు 36.19%,<br>• పరిశ్రమ 23.36%<br>• సేవలు 40.45%. |
| **దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా** | పేదరికం తరుగుదల 12.3% (2022–23) |

రాష్ట్రంలో 62శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నట్టు మంత్రి బుగ్గన తెలిపారు. రైతుల ఆదాయం పెంచడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని విశ్వసించే ప్రభుత్వం తమదని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాల పనితీరును ప్రపంచం మెచ్చుకుందని తెలిపారు. మిగిలిన 7,853 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో పాడిరంగం కీలక పాత్రం పోషిస్తుందని మంత్రి బుగ్గన తెలిపారు. గుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు. మాంసం ఉత్పత్తిలో రెండో స్థానం, పాల ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని వెల్లడించారు. పశువుల బీమా కోసం వైఎస్ఆర్ పశు బీమా పథకం తీసుకొచ్చినట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు. రాష్ట్రంలో 340 సంచార పశువైద్యశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 154 నియోజవర్గాల్లో జంతు వ్యాధుల నిర్ధారణ కేంద్రాలు మంజూరు చేశామన్నారు

**Andhra Pradesh Budget 2023-24**

## Gross Domestic Product of the State | రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి

**జాతీయోత్పత్తి (ఆంధ్రప్రదేశ్), భారతదేశం (కోట్ల రూపాయలలో), ప్రస్తుత ధరలు, 2011-12 నాటి స్థిర ధరలు ప్రాతిపదిక**

| సంవత్సరం | ప్రస్తుత ధరల వద్ద AP-GSDP/GDP | వృద్ధి (%)-AP | ప్రస్తుత ధరల వద్ద భారతదేశం GSDP/GDP- | వృద్ధి (%)-భారతదేశం | స్థిరమైన ధరల వద్ద AP - GSDP/GDP | వృద్ధి (%)-AP | -స్థిరమైన ధరల వద్ద భారతదేశం - GSDP/GDP | వృద్ధి (%)-భారతదేశం |
|---|---|---|---|---|---|---|---|---|

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2017-18 | 7,86,135 | 14.86 | 1,70,90,042 | 11.00 | 5,94,737 | 10.09 | 1,31,44,582 | 6.80 |
| 2018-19(TRE) | 8,73,721 | 11.14 | 1,88,99,688 | 10.60 | 6,26,614 | 5.36 | 1,39,92,914 | 6.50 |
| 2019-20(SRE) | 9,66,099 | 10.57 | 2,00,74,856 | 6.20 | 6,69,783 | 6.89 | 1,45,15,958 | 3.70 |
| 2020-21(FRE) | 10,14,374 | 5.00 | 1,98,00,914 | -1.40 | 6,70,321 | 0.08 | 1,35,58,473 | -6.60 |
| 2021-22(AE) | 12,01,736 | 18.47 | 2,36,43,875 | 19.40 | 7,46,913 | 11.43 | 1,47,71,681 | 8.90 |
| 2022-23(AE) | 13,17,728 | 16.22 | 2,72,04,000 | 7 | 11,33,837 | 7 | 1,59,71,000 | |
| 2023-24 (BE) | 14,49,501 | 10.00% | 2,93,90,000 | 9.1 | | 7.00% | | |

## Per capita income | తలసరి ఆదాయం

ప్రస్తుత ధరల ప్రకారం ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 2021-22లో ₹1,92,587 నుండి 2022-23లో ₹2,19,518కి పెరిగింది, ₹26,931 పెరిగింది. 2022-23లో భారతదేశ తలసరి ఆదాయం ₹1,72,000, 2021-22లో ₹1,48,524 నుండి ₹23,476 పెరిగింది. భారతదేశంలో 2023-24 కాలానికి ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయంలో18 వ స్థానం లో ఉంది.

**తలసరి ఆదాయం పెరుగుదల ప్రస్తుత ధరలలో (₹కోట్లలో)**

| **సంవత్సరం** | **తలసరి ఆదాయం(PCI) -AP** | **భారతదేశం -PCI** |
|---|---|---|
| 2017-18 | 1,38,299 | 1,15,224 |
| 2018-19(TRE) | 1,54,031 | 1,25,946 |
| 2019-20(SRE) | 1,69,320 | 1,32,115 |
| 2020-21(FRE) | 1,76,707 | 1,26,855 |
| 2021-22(AE) | 2,07,771 | 1,49,848 |

| | | |
|---|---|---|
| 2022-23(AE) | 2,19,518 | 1,72,000 |
| 2023-24 (BE) | 2,70,295 | 183,236 |

**The Indian Economy: A Review" instead of 'Economic Survey 2023-24**

## Agriculture | వ్యవసాయం

వ్యవసాయ రంగానికి రూ.11,589 కోట్లు కేటాయించారు. 2023-24 బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణకు రూ.1,212 కోట్లు, మత్స్యకారుల బీమాకు రూ.125 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా రైతులకు వడ్డీలేని రుణాల కోసం రూ.500 కోట్లు, వైఎస్ఆర్ రైతు బరోసాకు రూ.4,020 కోట్లు ఆర్థిక మంత్రి కేటాయించారు. మత్స్య, పండ్లు, గుడ్లు, పామ్ ఆయిల్, కోకో, మిర్చి, పొగాకు లో రాష్ట్రం ప్రధమ స్థానంలో ఉంది.

## Education and Skill development | విద్య మరియు నైపుణ్యాభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్య కోసం 2023-24 బడ్జెట్ లో 12.6% నిధులు కేటాయించింది. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి రూ.1,166 కోట్లు, అమ్మ ఒడి పథకానికి రూ.6,500 కోట్లు కేటాయించారు. జగనన్న విద్యా దీవెనకు రూ.2,841.64 కేటాయించగా, జగన వసతి దేవనకు రూ.2,200 కోట్లు కేటాయించారు. అదనంగా, మాధ్యమిక విద్యా రంగానికి ప్రభుత్వం రూ.29,690 కోట్లు కేటాయించింది. నైపుణ్యాభివృద్ధి కొరకు 2023-24 బడ్జెట్ లో 1,166 కోట్లు కేటాయించారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ కోసం బడ్జెట్ లో 512.37 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్య కోసం 2064.71 కోట్లు కేటాయించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య కోసం RTE మార్గదర్శకాలను అమలు చేయడానికి ప్రాధాన్యతనిచ్చింది, తద్వారా ప్రాథమిక పాఠశాలను 1 కి.మీ.లోపు మరియు ప్రాథమికోన్నత పాఠశాల ప్రతి నివాసానికి 3 కి.మీ. దేశంలోనే అత్యంత ఆరోగ్యకరమైన విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిలో రాష్ట్రం ఒకటి (23) మరియు చాలా మంది (99.97%) ఉపాధ్యాయులు తగిన వృత్తిపరమైన అర్హతలను కలిగి ఉన్నారు.

పాఠశాల విద్య యొక్క ప్రాప్యత మరియు నాణ్యతను మెరుగుపరచడానికి కొన్ని వ్యూహాలు క్రింది విధంగా ఉన్నాయి:

- ప్రోత్సాహక పథకాలు, వంతెన తరగతులు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా అట్టడుగు వర్గాలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడం
- ICT సాధనాలను ఉపయోగించడం ద్వారా ఫలిత సూచికల యొక్క మెరుగైన పర్యవేక్షణ పాఠశాలల్లో వృత్తి విద్యను మెరుగుపరచడం
- విద్య నాణ్యతను మెరుగుపరచడానికి ICT సాధనాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఉపయోగించడం

[Key Statistical Information Of Andhra Pradesh for APPSC Group 2 and Group 1]

## Pensions and Insurance | పెన్షన్లు మరియు బీమా

AP బడ్జెట్ 2023లో YSR-PM బీమా యోజనకు మొత్తం రూ.1,600 కోట్లు, వైఎస్ఆర్ పెన్షన్ బహుమతికి రూ.21,434 కోట్లు, సామాజిక భద్రతా పెన్షన్లకు రూ.21,434.72 కోట్లు కేటాయించారు. YSR భీమా ని 2021 జులై 1 న ప్రవేశపెట్టారు మరియు దాదాపు 1.21 కోట్ల BPL కుటుంబాలు ఇందులో నమోదు చేసుకున్నాయి YSR భీమా కోసం 2023-24 బడ్జెట్ లో 372 కోట్లు కేటాయించారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ